# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 394 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.24.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టులో విచారణ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 23

తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసిన హైకోర్టు కంచె గచ్చిబౌలి భూములను టీజీఐఐసీకి కేటాయించిన ప్రభుత్వం భూమిని అభివృద్ధి చేసి ఐటీ కంపెనీలకు కేటాయించేలా టీజీఐఐసీ ప్రణాళిక హైకోర్టులో వేర్వేరుగా 4 ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు టీజీఐఐసీకి భూమిని అప్పగిస్తూ జారీ చేసిన జీఓను రద్దు చేయాలన్న పిటీషనర్లు సుప్రీంకోర్టుకు చేరిన కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారం సుమోటోగా విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు కొట్టేసిన చెట్లకు బదులుగా మళ్లీ మొక్కలు నాటాలని సుప్రీంకోర్టు ఆదేశం లేకపోతే సీఎస్‌తో పాటు బాధ్యులైన అధికారులను జైల్లో పెడతామని హెచ్చరించిన సుప్రీంకోర్టు.

## తెలంగాణలో అమల్లోకి వచ్చిన 112 అత్యవసర నెంబర్




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 23

ఇక మీదట అన్ని అత్యవసర సేవలకు 112.
పోలీస్, ఫైర్, రోడ్డు ప్రమాదాలు, మెడికల్,
ఉమెన్ / చిల్డ్రన్ అత్యవసర సేవలకు 112
112 డయల్ చేయగానే జిపిఎస్ ద్వారా ట్రాక్ చేసి నేరుగా సేవలు.
ప్యానిక్ బటన్ ని గట్టిగా నొక్కితే ఆండ్రాయిడ్ ఫోన్ నుంచి 112 కి కాల్.బిలి
డాక్టర్ ధన సరి సీతక్క ( పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి)

## కాంగ్రెస్ పార్టీకి కొండా దంపతులు కావాలా? మేము కావాలా? తేల్చి చెప్పండి



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 23

కొండా దంపతులపై ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యాదు చేసిన ఐదుగురు ఉమ్మడి వరంగల్ ఎమ్మెల్యేలు కొండా దంపతులపై విచారణకు కమిటీ ఏర్పాటు చేయాలని మల్లు రవికి ఏఐసీసీ ఆదేశాలు కొండా సురేఖ, కొండా మురళీ వరంగల్ లోని అన్ని నియోజకవర్గాల్లో తల దూర్చి, అడ్డగోలుగా మాట్లాడుతూ వివాదాలు సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం కొండా దంపతులపై కఠినచర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ను కలిసిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణ, నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

## ఎంపీ రఘునందన్ రావు కు బెదిరింపు ఫోన్ కాల్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 23

సోమవారం సాయంత్రం లోగా రఘునందన్ రావు చంపుతామని ఫోన్ చేసి బెదిరించిన మధ్యప్రదేశ్ కు చెందిన దుండగులు బెదిరింపుకల్ గురించి డీజీపీకి మెదక్ ఎస్. పి కి ఫిర్యాదు చేసిన రఘునందన్ రావు

## నేడు కేబినెట్ సమావేశంచర్చకు రానున్న కీలక అంశాలు ఇవే



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 23

సోమవారం మధ్యహ్నం 3 గంటలకు సచివాలయంలో తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన బనకచర్ల పై ఏం చేద్దాం అనే అంశంపై సుదీర్ఘ చర్చ జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వ పెద్దలు కేంద్రానికి అభ్యంతరాలు తెలిపారు. ఈ అంశంపై అధికారులు, మంత్రులతో కూడిన కమిటీ నియమించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఆ తరువాత ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశానికి కూడా ప్రభుత్వం ఏర్పాట్లు చేసే ఛాన్స్ ఉంది.

స్థానిక సంస్థ ఎన్నికలపై క్లారిటీ

ఈ కేబినెట్ సమావేశంలో మరో ముఖ్యమైన అంశం ఏంటంటే.. స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహణ. జూలైలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తామని ఇప్పటికే మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. దీంతో ఎన్నికల నిర్వహరణపై ఒక స్పష్టత కూడా ఈ భేటీ తర్వాత వచ్చే అవకాశం ఉంది. దాంతో పాటు ఆర్ఆర్ఆర్(రిజినల్ రింగ్ రోడ్డు) దక్షిణభాగం అలైన్మెంట్కుకు ఆమోదం తెలపనున్నారు. బాగ్ లింగంపల్లి హౌసింగ్ బోర్డు భూములపై నిర్ణయం తీసుకుంటారని సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి.. పథకాలపై చర్చించే అవకాశం ఉంది. రైతు భరోసా విజయోత్సవాల నిర్వహించాలని కూడా ఈ కేబినెట్ సమావేశంలో నిర్ణయించనున్నారు. వాన కాలం పంటలకు రైతు భరోసా నిధుల పంపిణి చేయనున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ పై చర్చించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు మంత్రి వర్గ ఆమోదం ఉందా లేదా.. ఈ నెల 30 లోగా వివరాలు అందించాలని ప్రభుత్వానికి పీసీ ఘోష్ కమిషన్ లేఖ రాసింది. దీనిపై కూడా నేటి కేబినెట్ భేటీలో చర్చించే అవకాశం. కాగా నేటి క్యాబినెట్ భేటీకి ముగ్గురు కొత్త మంత్రులు హాజరుకానున్నారు. కొత్త మంత్రులు వివేక్, వాకిటి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిచయ కార్యక్రమం కూడా ఉండబోతోంది.

## మావోయిస్టులతో ఎలాంటి చర్చలు జరిపేదే లేదని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు

### ఆయుధాలు విడిచి జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు.



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 23

వర్షాకాలంలో కూడా నక్సల్స్ ఏరివేత కొనసాగుతుందని, మార్చి 2026లోగా నక్సల్స్ను పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యం అన్నారు ఆయుధాలు వదలిన వారిని తాము హృదయపూర్వకంగా స్వాగతిస్తామని తెలిపారు. రెండు రోజుల పర్యటన సందర్భంగా పలు కీలక పనులకు శంకుస్థాపన ఆయన ఈ మేరకు ఛత్తీస్గఢ్లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో విష్ణు దేవ్ సాయి ప్రభుత్వం దూసుకుపోతుందని, నక్సల్స్ ఏరివేతలో అతిపెద్ద విజయం సాధించారని అమిత్ షా ప్రశంసించారులి నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌ను వేగవంతం చేయడమే కాకుండా, ఎప్పటికప్పుడు దానికి మార్గనిర్దేశం చేస్తూ వస్తుందని తెలిపారు. తాను గత పదకొండు సంవత్సరాలుగా ఛత్తీస్‌గఢ్‌కు వస్తున్నాని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌ను అభివృద్ధి చేసిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని వ్యాఖ్యానించారు. అంతకుముందు ఛత్తీస్‌గఢ్‌లోని నవ రాయ్‌పూర్ అటల్ నగర్‌లో మూడు నూతన కార్యక్రమాలకు అమిత్ షా ఆదివారం శంకుస్థాపన చేశారు. నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ క్యాంపస్, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ పనులు ప్రారంభ

## స్థానిక సంస్థల ఎన్నికలపై తీర్పు రిజర్వ్ చేసిన తెలంగాణ హైకోర్టు




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 23

ఇవాళ(సోమవారం) విచారణ జరిపింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వినిపించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే ఇంకా పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలనే నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటీషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన విషయం తెలిసిందే.

## నేను ఎప్పుడూ రాష్ట్రం బాగు కోసమే ఆలోచిస్తా పవన్

అమరావతి నివాస్ న్యూస్

జూన్ 23 అమరావతి తాను ఎప్పుడూ రాష్ట్రం బాగు కోసమే ఆలోచిస్తానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సుపరిపాలన-తొలి అడుగు సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. “వైకాపా పాలన చూశాక ఏపీకి అసలు వెలుగు వస్తుందా అని అనుకున్నా. కూటమి ప్రభుత్వం రాకుంటే ఏపీ ఏమయ్యేదో అనిపించింది. కుదేలైన ఆర్థిక వ్యవస్థను చంద్రబాబు గాడిన పెడుతున్నారు. రాష్ట్రానికి ప్రధాని మోదీ అండగా ఉన్నారు”అని చెప్పారు.



# పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 23

నేడు యువత పోరు పేరుతో నిరసన ప్రదర్శనకు వైసీపీ విద్యార్థి విభాగం పిలుపు యువత పోరు కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నేతలు గౌతమ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కలెక్టర్ కార్యాలయం లోపలికి వెళ్లేందుకు 50 మందిని అనుమతి ఇచ్చిన పోలీసులు అందరిని కార్యాలయం లోపలికి పంపాలంటూ పోలీసులతో వైసీపీ శ్రేణుల వాగ్వాదం ఒక్కసారిగా పోలీసులపైకి దూసుకొచ్చిన వైసీపీ శ్రేణులు, కలెక్టర్ కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నం వైసీపీ శ్రేణులను నిలువరించేందుకు స్వల్ప లాఠీచార్జి చేసిన పోలీసులు.


# ఏ సి బి కి పట్టుబడ్డ అసిస్టెంట్ ఇంజనీర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 23

ఏడాదిలో ఇప్పటివరకు 123.వ ఏసీబీ కేసు నమోదు ఫిర్యాదారానికి సంబంధించిన బిల్లులను ప్రోసెస్ చేసి సంబంధిత పై అధికారులకు పంపించడానికి. అధికారికంగా సహాయం చేసేందుకు ఫిర్యాదారు నుండి 15000/-(ఇతపూర్వమై రూ5000/- తీసుకున్నది) లంచం తీసుకుంటూ తెలంగాణ అనిషా అధికారులకు పట్టుబడిన హైదరాబాద్ అంబర్ పేట బోల్నాక నెహ్రూ నగర్ వార్డ్ నెంబర్ 2 లో గల హైమా అన్న పాసం కార్యాలయంలోని సహాయక ఇంజనీర్ (శ్రీమతి)టి మనిషా

# రాయదుర్గంలో భారీగా డ్రగ్స్ పట్టివేత



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 23

హైదరాబాద్ రాయదుర్గంలో భారీగా డ్రగ్స్ పట్టుకుంది యాంటీ నార్కొటిక్ బృందం. సుమారు రూ.30లక్షలు విలువ చేసే కొకైన్ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నైజీరియా నుంచి భారత్ వచ్చిన ఓ వ్యక్తి పలు రేవ్ పార్టీలకు డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అతడి నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసిన ఆరుగురు సెలబ్రెటీలను పోలీసులు గుర్తించారు. ఒక నైజీరియన్తో పాటు ఇద్దరు డ్రగ్స్ ప్లీడర్ను అదుపులోకి తీసుకున్నారు.

# రాజధానిలో బిజెపికి రెండెకరాలు

అమరావతి బ్యూరో : రాజధాని పరిధిలో రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం భూ పందేరం గావించింది. అందులో భాగంగా బిజెపి కార్యాలయానికి రెండెకరాలు కేటాయించింది. అలాగే అమరావతిలో కొత్తగా ఆరు సంస్థలకు భూములు కేటాయిస్తూ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. గతంలో భూములు పొందిన నాలుగు సంస్థలకు ఇచ్చిన విస్తీర్ణంలో మార్పులు చేసింది. రెండు సంస్థలకు రద్దు చేసింది. సోమవారం ఉదయం వెలగపూడి సచివాలయంలో రాజధానిలో భూముల కేటాయింపులకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం 18వ సమావేశం జరిగింది. దీనికి పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ, పరిశ్రమల మంత్రి టిజి భరత్ హాజరయ్యారు. మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ ఆన్‌లైన్లో పాల్గన్నారు. అనంతరం వివరాలను మంత్రి నారాయణ మీడియాకు వివరించారు. మొత్తం 16 అంశాల ఎజెండాలో 12 అంశాలకు సబ్ కమిటీ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్టుమెంట్, ఎపి గ్రామీణ బ్యాంకుకు రెండెకరాల చొప్పున కేటాయించారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 40 సెంట్లు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి)కి 50 సెంట్లు, బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్‌కు 50 సెంట్లు కేటాయించారు.

# పెళ్లికి ముందే అక్రమ సంబంధం పెళ్లయిన నెలకే ప్రియుడితో కలిసి భర్తను చంపించిన భార్య

## తల్లీ, కూతురు ఇద్దరితో అక్రమ సంబంధం పెట్టుకున్న బ్యాంకు ఉద్యోగి పెళ్లయిన తరువాత ప్రియుడితో 2000 ఫోన్ కాల్స్ మాట్లాడిన యువతి



జోగులాంబ గద్వాల జిల్లా నివాస్ న్యూస్ జూన్ 23

జోగుళాంబ గద్వాల జిల్లాకు చెందిన తేజేశ్వర్(32) ప్రైవేటు సర్వేయర్‌గా పని చేస్తున్నాడు తేజేశ్వర్‌కు ఏపీలోని కర్నూలుకు చెందిన ఐశ్వర్యకు ఈ ఏడాది ఫిబ్రవరి 13న వివాహం నిశ్చయం చేసిన కుటుంబసభ్యులు పెళ్లికి ఐదు రోజులు ముందు ఐశ్వర్య కనిపించకుండా పోయింది. కర్నూలులోని ఓ ప్రముఖ బ్యాంకుకు చెందిన ఉద్యోగితో ఆమెకు సంబంధం ఉందని, ఐశ్వర్య అతడి వద్దకే వెళ్లిపోయిందని అంతా అనుకున్నారు. అయితే, ఫిబ్రవరి 16న ఇంటికి తిరిగొచ్చిన ఐశ్వర్య. తేజేశ్వర్‌తో ఫోన్లో మాట్లాడింది. తాను ఎవరితోనూ ప్రేమలో లేనని, కట్నం ఇవ్వడానికి అమ్మ పడుతున్న ఇబ్బందిని చూసి తట్టుకోలేక స్నేహితురాలి ఇంటికి వెళ్లిపోయానని చెప్పింది నువ్వంటే నాకు చాలా ఇష్టం.. అంటూ విలపించింది. దీంతో ఐశ్వర్యను నమ్మిన తేజేశ్వర్ ఆమెను పెళ్లాడేందుకు అంగీకరించాడు తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినా ఒప్పించి మే 18న ఐశ్వర్యను పెళ్లి చేసుకోగా.. ఐశ్వర్య భర్తను పట్టించుకోకుండా నిత్యం ఫోన్లో మాట్లాడుతుండడంతో పెళ్లయిన రెండో రోజు నుంచే ఇరువురి మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. ఈ క్రమంలో జూన్ 17న తేజేశ్వర్ అదృశ్యమవ్వగా.. అతడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు గాలింపులో భాగంగా ఏపీలోని పాణ్యం పోలీసులకు తేజేశ్వర్ మృతదేహం దొరికింది. తేజేశ్వర్ కుటుంబసభ్యులు ఐశ్వర్యపై అనుమానం వ్యక్తం చేయగా... ఐశ్వర్య, ఆమె తల్లి సుజాతను పోలీసులు విచారించగా విస్తుపోయే విషయాలు బయటికొచ్చాయిఐశ్వర్య తల్లి సుజాత కర్నూలులోని ఓ ప్రముఖ బ్యాంకులో స్వీపర్‌గా పని చేస్తుంది. అదే బ్యాంకుకు చెందిన సదరు ఉద్యోగితో ఆమెకు వివాహేతర సంబంధం ఉందని తెలిసింది. సదరు ఉద్యోగి క్రమంగా ఐశ్వర్యతోనూ సంబంధం పెట్టుకున్నట్లు సమాచారం. తేజేశ్వర్‌ను పెళ్లాడిన తర్వాత ఐశ్వర్య సదరు బ్యాంకు ఉద్యోగితో 2,000 సార్లు ఫోన్ మాట్లాడినట్టు పోలీసులు కాల్ డేటాలో గుర్తించారు. ఈ క్రమంలో తమ సంబంధానికి అడ్డుగా ఉన్న తేజేశ్వర్ అడ్డు తొలిగిస్తే అతని ఆస్తి తమ సొంతం అవుతుందని హత్యకు పథకం పన్నినట్లు సమాచారం తేజేశ్వర్‌ను హత్య చేయించేందుకు ఆ బ్యాంకు ఉద్యోగి కొందరికి సుపారీ ఇవ్వడమే కాక తన డ్రైవరు వారి వెంట పంపినట్టు తెలిసింది. ముందస్తు పథకం ప్రకారం.. కొంతమంది వ్యక్తులు జూన్ 17న తేజేశ్వర్ ను కలిసి. తాము 10 ఎకరాల పొలం కొంటున్నామని, దాన్ని సర్వే చేయాలని చెప్పి గద్వాలలో కారు ఎక్కించుకుని తీసుకెళ్లారు కారులోనే తేజేశ్వర్ పై కత్తులతో దాడి చేసి గొంతుకోసి చంపేసి మృతదేహాన్ని పాణ్యం సమీపంలోని సుగాలిమెట్టు వద్ద పారవేశారు బ్యాంకు ఉద్యోగి ప్రస్తుతం పరారీలో ఉండగా.. ఇక, ఐశ్వర్య, సుజాతను ఇప్పటికే అరెస్టు చేసిన పోలీసులు..

# కావలి పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య





ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 23

క్రిష్ణారెడ్డి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ఆదివారం కావలి పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు..కావలి పట్టణంలో వివిధ పత్రికల్లో విలేకరిగా 40 సంవత్సరాల నుండి పనిచేస్తున్న వార్త సీనియర్ జర్నలిస్ట్, ఆర్యవైశ్య నాయకులు ఓలేటి నాగేశ్వరరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ఆదివారం నాగేశ్వరావు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాగేశ్వరావు కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. తన కలం ద్వారా అనేక సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరింప చేశారని అన్నారు. ఒక మిత్రుడుగా అనేక సలహాలు అందించేవాడని తెలిపారు. నాగేశ్వరరావు లేని లోటు వ్యక్తిగతంగా తనకు కూడా లోటని తెలిపారు... అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి, కావలి వాసి షేక్ ఖాదర్ భాషా కుటుంబ సభ్యులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు గారు పరామర్శించారు. ముందుగా ఖాదర్ బాషా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని భరోసా కల్పించారు...

# ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారలకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 23 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారలకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియతో కలిసి కలెక్టరు (117) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు......

# అప్లికేషన్ రిజెక్ట్ చేస్తే కారణం చెప్పాల్సిందే భూ సమస్యల దరఖాస్తులపై సర్కార్ నిర్ణయం

## ఇష్టమొచ్చినట్లు అప్లికేషన్లను తిరస్కరిస్తున్న అధికారులు
## వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు
## తిరస్కరణకు లిఖితపూర్వకంగా
## కారణం చెప్పాలన్న సర్కార్ రెవెన్యూ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా
## 8 లక్షలకు పైగా దరఖాస్తులుప్రభుత్వ నిర్ణయంతో రైతులకు మేలు


హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 23

హైదరాబాద్, రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఏ ఒక్క భూ సంబంధిత దరఖాస్తునూ.. నిర్దిష్టమైన, లిఖితపూర్వకమైన కారణం లేకుండా తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు ఇష్టమొచ్చినట్లు అప్లికేషన్లు తిరస్కరిస్తున్నారన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో అందుకు కచ్చితమైన, సరైన కారణాన్ని చూపాల్సిందేనని ఆదేశించింది. గతంలో ధరణి పోర్టల్లో అప్లికేషన్లు పెట్టుకున్నప్పటికీ.. వాటిని కారణంగా లేకుండా కింది స్థాయి సిబ్బంది రిజెక్ట్ చేయడంతో ఇప్పుడు మళ్లీ రెవెన్యూ సదస్సుల్లో 8 లక్షలకు పైగా అప్లికేషన్లు వచ్చినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఫీల్డ్ లెవెల్ లోనూ తహసీల్దార్లు ఇష్టారీతిన దరఖాస్తులు తిరస్కరించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సర్కారు, దీనికి కళ్లెం వేసేందుకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. గతంలో మాదిరి ఇష్టమొచ్చినట్లు వ్యవహరించొద్దని, అక్రమాలకూ తావివ్వకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నది.వాస్తవానికి భూ భారతి చట్టం ప్రకారం.. భూ భూరతి పోర్టల్లో ఏ అప్లికేషన్ పెట్టుకున్నా.. వాటిని రిజెక్ట్ చేస్తే కారణం చెప్పాల్సి ఉంటుంది. ఇప్పుడు ఆఫ్లైన్లో దరఖాస్తులు స్వీకరించడం పెద్దఎత్తున అప్లికేషన్లు రావడంతో వాటిని డిస్పోజ్ చేసేందుకు లేనిపోని కారణాలు పెట్టి తిరస్కరణ చేయడం ఉండకూడదని, అవినీతికి ఆస్కారం ఉండొద్దని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. దీంతో రైతులు లబ్ధి పొందనున్నారు.

మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగొద్దు

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు మంచి స్పందన వచ్చింది. ఈ సదస్సుల్లో భూమికి సంబంధించిన రకరకాల సమస్యలపై ప్రజల నుంచి 8 లక్షలకు పైగా దరఖాస్తులు అందాయి. ఇందులో వారసత్వ భూముల బదిలీలు, భూ రికార్డుల సవరణలు, సరిహద్దు వివాదాలు, పట్టాదారు పాసుపుస్తకాల జారీ, మిస్సింగ్ సర్వే నంబర్లు, నాలా కన్వర్షన్లు వంటి ఎన్నో అప్లికేషన్లు ఉన్నాయి.

అయితే, ఈ దరఖాస్తుల్లో పైలట్ మండలాల్లో చాలా వరకు ఎలాంటి స్పష్టమైన కారణం లేకుండానే అధికారుల నుంచి అప్లికేషన్లు తిరస్కరణకు గురవుతున్నాయనే ఫిర్యాదులు ప్రభుత్వాన్ని చేరాయి. దీనివల్ల ప్రజలు మళ్లీ మళ్లీ ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తున్నదని, కాలయాపనతో పాటు భూ భారతి పోర్టల్ లో అప్లికేషన్ పెడితే ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని ప్రభుత్వం గుర్తించింది.




దీనిపై దృష్టి సారించిన ప్రభుత్వం.. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన లక్షలాది దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని, వాటిని తిరస్కరించే ముందు పరిశీలించి సరైన కారణం చెప్పాలని ప్రభుత్వం ఆదేశించింది. కొంతమంది తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు దరఖాస్తులను పరిశీలించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, సరైన కారణాలు చూపకుండానే తిరస్కరిస్తున్నారని ఇటీవల ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి సైతం అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఇకపై తిరస్కరణకు గురైన ప్రతి దరఖాస్తుకు, అందుకు గల పూర్తి కారణాన్ని వివరంగా అప్లికెంట్కు తెలియజేయాలని స్పష్టం చేశారు. ఒకవేళ దరఖాస్తు తిరస్కరణకు గురైతే.. ఆ కారణం చట్టబద్ధంగా ఉందా? లేదా? అనే అంశాన్ని కూడా పరిశీలించే అవకాశం దరఖాస్తుదారులకు లభిస్తుంది. అంతేగాకుండా, అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి వస్తుంది.

మరో ధరణి కావొద్దనే

గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్.. రైతులను ముప్పుతిప్పలు పెట్టింది. లక్షల సంఖ్యలో కొత్త భూ సమస్యలు తెరపైకి వచ్చాయి. ఎన్నికల ప్రచారంలో ధరణిని బంగాళఖాతంలో వేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అందులో భాగంగానే అధికారంలోకి వచ్చిన తర్వాత అందరి సలహాలు, సూచనలతో భూ భారతి చట్టాన్ని తెచ్చింది.

ఇందులో అప్పీళ్లు, ల్యాండ్ ట్రిబ్యునళ్ల వ్యవస్థను తీసుకొచ్చింది. భూ సమస్యల అప్లికేషన్ తిరస్కరిస్తే కారణం చెప్పాలని స్పష్టం చేసింది. దాంతో పాటు తప్పు చేసే అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకునే నిబంధన కూడా పెట్టింది. గతంలో తమ దరఖాస్తు ఎందుకు తిరస్కరించబడిందో తెలియక నిస్సహాయ స్థితిలో ఉన్న ప్రజలకు ఇప్పుడు తమ హక్కులను తెలుసుకునే అవకాశం లభిస్తుంది. సరైన కారణం లేకపోతే ఉన్నతాధికారులకు అప్పీల్ చేసుకునే చాన్స్ కూడా లభిస్తుంది.

# మాధకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

## ప్రకృతిని ప్రేమిద్దాం చెడు వ్యసనాలకు దూరంగా ఉందాం
## జిల్లా ఎస్ పిమహేష్ బి. గితే ఐపిఎస్

ఇల్లంతకుంట మండలం నివాస్ న్యూస్ జూన్ 23

మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం విద్యార్థులు,పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్ పి మహేష్ బి. గితే ఐపిఎస్ ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రతి ఒక్కరు ప్రకృతిని ప్రేమిస్తు చెడు వ్యసనాలకు దూరంగా ఉ ండాలన్నారు.మాధకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థిని విద్యార్థులు భాగస్వామ్యం కీలకమని, మాదకద్రవ్యాలు వలన కలుగు అనర్థాలపై కుటుంబ సభ్యులకు,స్నేహితులకు,గ్రామాల్లో అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరు చెట్లు నాటుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అలవాటు చేసుకోవలన్నారు.



విద్యార్థులతో ప్రతిజ్ఞ అనంతరం వారితో కలిసి సెల్ఫీ పాయింట్ వద్ద సెల్ఫీ దిగి విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా ఎస్పీ. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ మొగిలి, టాస్కోఫోర్స్ సి.ఐ నటేష్,ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, ఎస్.ఐ లు అ

# 39వ ఒలంపిక్ డే రన్ కార్యక్రమంలో మంత్రివర్యులు వాకిటి శ్రీహరి.



నివాస్ న్యూస్ ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 39వ ఒలంపిక్ డే రన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య ,క్రీడలు మరియు యువజనుల శాఖ మంత్రివర్యులు " వాకిటి శ్రీహరి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు.ఏపీ జితేందర్ రెడ్డి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

ఒలంపిక్స్ డే రన్ సందర్భంగా మంత్రి కి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ , తెలంగాణ ఒలంపిక్స్ అసోసియేషన్ ఒలంపిక్ జ్యోతిని అందజేసి క్రీడాకారుల ధ్వనుల నడుమ ఘనంగా స్వాగతం పలుకగా జాతీయస్థాయిలో ప్రతిభ కనపరచినటువంటి క్రీడాకారునికి నగదుతో కూడినటువంటి చెక్కును అందజేయడం జరిగింది

అనంతరం మంత్రివర్యులు మాట్లాడుతూ క్రీడల పట్ల క్రీడల అభివృద్ధి పట్ల పెద్దలు మన ప్రియతమ నాయకులు రేవంత్ రెడ్డి చాలా సానుకూలంగా ఉన్నారని కావున ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు తాము పాల్గొన్న క్రీడల్లో ఎంతో ఓర్పుగా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు

ఇట్టి కార్యక్రమంలోప్రిన్సిపల్ సెక్రెటరీ, ప్రభుత్వ సలహాదారులు జయేష్ రంజన్ , డైరెక్టర్ సోనీ బాలా దేవీ మరియు సంబంధిత అధికారులు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


# డాక్టర్ శామ ప్రసాద్ ముఖర్జీ సిద్ధాంతాలను, త్యాగాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళండి

**బీజేపీ మాగనూర్ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా భారతీయ జనతా పార్టీ మాగనూర్, క్రిష్ణ ఉమ్మడి మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ షమప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా మాగనూర్ లో శామ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూజలు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించిన మాట్లాడిన ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప దేశ నికి స్వతంత్ర0 వచ్చిన తరువాత మైనారిటీ సంతూష్టికరణ రాజకీయాల్లో భాగంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశం లో అంతర్భాగనైనా జమ్మూ, కష్మీర్ కు స్వయం ప్రతిపత్తిని కల్పించి, ఒకే దేశం లో రెండు, రాజ్యాంగాలు,రెండు జెండాలు, రెండు ప్రధాన మంత్రుల చేసిన ఆ రోజుల్లో ప్రభుత్వం లో మంత్రిగా ఉన్న డాక్టర్ శామ్ ప్రసాద్ ముఖర్జీ ఏక్ దేశ్ మే, దో నిషాని, దో విధన్, దో ప్రధాన్ నహి ఛాలెంగే అని కాంగ్రెస్ ప్రభుత్వం నుండి బైటికి వచ్చి జనసంగ్ పార్టీని స్థాపించి ఉద్యమాన్ని ప్రారంభించి జమ్మూ కష్మీర్ లోకి అడుగు పెడితే వారిని ప్రభుత్వం అరెస్ట్ చేసి 40 రోజులు జైల్లో పెట్టి

# శ్రీశైలం జలాశయానికి పోటెత్తిన వరద



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 23**

జూరాల డ్యాం నిండిపోవడంతో అధికారులు గేట్లు ఎత్తారు. దీంతో వరద నేరుగా శ్రీశైలం జలాశయానికి చేరుతుంది. కాగా ప్రస్తుతం జూరాల నుంచి శ్రీశైలానికి 60,587 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. ఔట్ ఫ్లో నిల్‌గా ఉంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 854.20 అడుగులకు చేరింది. నిల్వ సామర్థ్యం ప్రస్తుతం 89.7132 టీఎంసీలకు చేరింది. ప్రస్తుతం కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల్లో విద్యుతుత్పత్తిని అధికారులు నిలిపేశారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 23**

జూలై 13 న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తో పాటు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, అర్చకులు కలిసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి కి ఆహ్వాన పత్రికను అందించారు ఈ సందర్భంగా మహంకాళి ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి కి ఆశీర్వచనం అందించారు.

# నిత్య పెళ్లి కూతురు ఇప్పటికే 12 పెళ్లిళ్లు ఆమె టార్గెట్ వాళ్లే




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 23**

ఒకప్పుడు నిత్య పెళ్లి కొడుకుల వ్యవహారలు వెలుగు చూసేవి. ఇప్పుడు కాలం మారిపోయింది.నిత్య పెళ్లి కూతుళ్లు కూడా చెలరేగిపోతున్నారు.ఓవైపు ప్రియుడి కోసం కట్టుకున్న వాడినే స్కెచ్ వేసి మరి కాటికి పంపుతుండగా.. ఇప్పుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఓ నిత్య పెళ్లి కూతురు వ్యవహారం వెలుగు చూసింది.. ఒకటి కాదు.. రెండు కాదు.. మూడు కూడా కాదు.. ఏకంగా ఇప్పటి వరకు 12 పెళ్లిళ్లు చేసుకున్న నిత్య పెళ్లి కూతురుపై జిల్లా ఎస్పీ కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు బాధితులు.. అయితే, ఈ నిత్య పెళ్లి కూతురు ఎవరిని పడితే వారిని పెళ్లి చేసుకోదండోయ్.. ఆమె, టార్గెట్ అంతా వేరు.. ఆమె వెనుక ఓ గ్యాంగ్ కూడా ఉందంటే నమ్మండి.. ఆర్థిక స్థిరత్వం కలిగి విడాకులు తీసుకున్న పురుషులను టార్గెట్గా చేసుకుని మోసం చేస్తుందట.. రామచంద్రాపురం గ్రామానికి చెందిన బేతి వీర దుర్గా నీలిమ. ఇక, నీలిమకు ఆమె తల్లి బేతి వీరలక్ష్మి, రామకృష్ణ, కల్యాణ్ అనే ముగ్గురు వ్యక్తుల సహకారం ఉందట.. విడాకులు తీసుకుని డిప్రెషన్ లో ఉన్న పురుషులను ఎంచుకుని.. వారికి మాయ మాటలు చెప్పి వివాహం చేసుకోవడం పనిగా పెట్టుకుంది నీలిమ.. కొంత సమయం తీసుకుని.. ఆ తర్వాత తన కన్నింగ్ ఐడియాను అమలు చేస్తోంది.. వారి నుండి డబ్బులు దోపిడీ చేస్తుంది.. తిరగబడితే తప్పుడు కేసులు పెట్టి వేధిస్తోంది.. ఏదైనా గుట్టుగా చేద్దామనుకుంటే ఎక్కువ కాలం సాగదు కదా..? నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు చెందిన ముగ్గురు బాధితులు జిల్లా ఎస్పీ కృష్ణారావును కలిసి ఫిర్యాదు చేశారు.. తమకు జరిగిన అన్యాయాన్ని.. ఎలా మోస పోయామనే విషయాన్ని ఎస్పీకి వివరించారు

# ఫాస్టాగ్ పై కేంద్రం కీలక నిర్ణయం

**3000 రూపాయలు చెల్లిస్తే దేశ వ్యాప్తంగా ఎక్కడికైనా 200 ట్రిప్పులు**

**ఆగస్టు 15 నుంచి దేశ వ్యాప్తంగా కొత్త నిబంధన అమలు**

**కమర్షియల్ వాహనాలకు వర్తించని కొత్త నిబంధన**






**న్యూ ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 23**


వాహనదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఫాస్టాగ్ కోసం రూ.3,000 చెల్లిస్తే ఏడాదికి 200 ట్రిప్పులు హైవేల పై ప్రయాణం విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. రూ.3,000 చెల్లించి ఫాస్టాగ్ బేస్డ్ పాస్ తీసుకుంటే ఏడాదిలో దేశవ్యాప్తంగా ఏ జాతీయ రహదారి పైనైనా 200 ట్రిప్పులు ప్రయాణించవచ్చని కేంద్రమంత్రి గడ్కరీ తెలిపారు. ఇది కార్లు, జీపులు లాంటి నాన్ కమర్షియల్ ప్రైవేట్ వాహనాలకే వర్తిస్తుందని చెప్పారు. ఈ నిర్ణయం ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. Rajmarg Yatra App నుంచి పాస్ తీసుకోవచ్చన్నారు.

# ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు హుస్సేన్ నాయక్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్ లావుడియా రాజు నాయక్....



హనుమకొండ జిల్లా జూన్ 23 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హనుమకొండ జిల్లా పూరిగుట్టలో ఈరోజు ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు హుస్సేన్ నాయక్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ట్రైబల్ వర్క్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్ నాయక్ లావుడియా రాజు నాయక్ జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు అజ్మీర వెంకట్ నాయక్ హైదరాబాద్ అధ్యక్షులు రామ్ కుమార్ మరియు బంధుమిత్రులు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలి దేవుని ఆశీస్సులు మీ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటూ మరోసారి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర జిల్లా కమిటీ నాయకులు మరియు బంధుమిత్రులు.....

# పసుపులేటి పవన్ పేరిట అర్చన సేవలు





శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం లో మాజీ మంత్రి వర్యులు కిర్తి శేషులు పసుపులేటి బ్రహ్మయ్య తనయుడు పసుపులేటి పవన్ కుమార్ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని అభిమానులు అర్చన సేవలు వేద పండితుల మధ్య వేద మంత్రోచ్చారణలతో నిర్వహించారు.రాజంపేట భువనగిరిపల్లె లో కోలువైనా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం లో సోమవారం నాడు తెలుగుదేశం పార్టీ యువనాయకుడు పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు అర్చన సేవలో భారీ ఎత్తున పాల్గొన్నారు. పవన్ కుమార్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలకు మునుముందు మంచి సేవ చేయాలని లక్ష్మీనరసింహస్వామి వెన్ను దన్నుగా ఉండి పవన్ కుమార్ ఆయువు ఆరోగ్యాలు సుబిక్షంగా ఊడాలని దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా పవన్ కుమార్ గారికి బాగుండాలని స్వామి వారికీ అంగరంగ వైభవంగా పూల దండాలు వేసి అర్చన సేవలు చేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ యువసేన నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చలువాది ప్రకాష్ మిత్ర బృందం చే వైద్య సహాయం






నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ : కరకవాగు బంజారా కాలనీ నివాసి బట్టు మంజుల కు ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చింది. దానికి సంబంధించిన వైద్యమునకు వాళ్ల దగ్గర ఉన్న డబ్బులు అప్పులు చేసిన డబ్బులతో కీమోథెరపీ ట్రీట్మెంట్ చేపిస్తున్నారు కానీ మందులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. బాధితులు ఈ విషయము ను పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే స్పందించిన చలవాది ప్రకాష్ మరియు వారి మిత్ర బృందం 22,000 రూపాయలు ఇచ్చారు.ఈ సందర్భంగా చలవాది ప్రకాష్ మాట్లాడుతూ ముఖ్యంగా వైద్యం, చదువు,పెళ్లి విషయం లో మా దృష్టికి వచ్చిన ప్రతి వాటికి కూడా మాకు చేతనైనంత వరకు వారికి సహాయం అందిస్తున్నాము అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, చలవాది రాజ్యలక్ష్మి, కొత్తగుండ్ల కుటుంబరావు, సునీత, కొండ్లె శ్రీనివాస్, మిల్లు రవీందర్, కళాంజలి నాయుడు, పెనుకొండ కార్తీక్ ఏ డి ఈ, సంపత్ మంత్రి, గోవింద్ మణియార్ ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

# పాల్వంచ లోని శ్రీ చైతన్య పాఠశాల రెండవ బ్రాంచ్ నందు యోగ డే వేడుకలు






నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెంలోని శ్రీ చైతన్య పాఠశాల రెండవ బ్రాంచ్ నందు అంగరంగ వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మిర్యాల రాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21 మనం అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటాం అని యోగా అనేది భారతీయ సంస్కృతి నుండి వచ్చిన ఒక గొప్పవరం అని ఇది శరీరానికి ఆరోగ్యం, మనసుకు శాంతి మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుంది అని యోగాను చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ చేయవచ్చు అని మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా మన జీవితాన్ని సక్రమంగా నడిపించడంలో సహాయపడుతుంది అని ప్రతిరోజు 30 నిమిషాలు నడవడం వలన చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలియజేశారు.ఈ సందర్భంగా కొత్తగూడెం ఏజీఎం జయప్రకాష్ మాట్లాడుతూ 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవం కి ఒకే భూమి ఒకే ఆరోగ్యం ఇతివృత్తాన్ని ఎంచుకున్నారు.ఈ థీమ్ ఆరోగ్యం సుస్థిరత పర్యావరణం మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ప్రతిబింబిస్తుంది అంటూవివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బండి అప్పజెప్పెయ్యరా అబ్బాయ్

**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 23**



అ ద్విచక్ర వాహనంపై 233 ట్రాఫిక్ పెండింగ్ చలాన్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న తన సిబ్బందితో కలసి కాజీపేట చౌరస్తాలో వాహన తనిఖీలో చేసే సమయంలో హన్మకొండ ప్రాంతానికి చెందిన అస్లం అనే వ్యక్తి వాహనానికి సంబందించి పెండింగ్ చలాన్లు తనిఖీ చేయగా ఏకంగా 233 ట్రాఫిక్ చలాన్లను పెండింగ్ లో ఉన్నాయి ఈ చలాన్లు మొత్తం 45,350/- కావడంతో జరిమానా మొత్తం చెల్లించే వరకు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు అయినా ఆ బండి 20 ఏళ్ల కిందది.. అమ్మితే 10వేలు కూడా రావు సారు. ఎన్నో కొన్ని 10 వేలు కట్టించుకుని మరొక నెల తర్వాత మరిన్ని కట్టించుకోవాల్సింది. ఇప్పుడేం లాభం ఆ అస్లాం రూపాయి కట్టకుండా బండి మీ దగ్గరే వదిలేసి పోతాడు. నలభై వేలు మీకు కట్టడు ఈ డబ్బుతో ఇంకో బండి కొంటాడు.

# 44వేల మందికి పైగా బాలలకు విముక్తి

న్యూఢిల్లీ :నివాస్ న్యూస్ ప్రతినిధి గతేడాది ఏప్రిల్ నుంచి ఈ సంవత్సరం మార్చి వరకు 27వేలకు పైగా ఆపరేషన్లలో దోపిడీ బారి నుంచి విముక్తి పొందిన బాలలు 44,902 మంది ఉన్నారు. వీరిలో దాదాపు 90 శాతం మంది బాల కార్మిక వ్యవస్థ నుంచి రక్షించబడ్డారు. అధికారుల సహకారంతో కొన్ని స్వచ్ఛంద సంస్థలు పిల్లలను రక్షించాయి. బాల కార్మికులకు సంబంధించి అత్యధిక సంఖ్యలో (23,530) రెస్క్యూ ఆపరేషన్లు జరిగాయి. ఆ తర్వాతి స్థానంలో లైంగిక దోపిడీ కేసులు (2766), భిక్షాటన కేసులు (1092) ఉన్నాయి. భారత్ చైల్డ్ ప్రొటెక్షన్ అనే స్వచ్ఛంద సంస్థ రూపొందించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దేశవ్యాప్తంగా 26 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల (యుటిలు)లో బాల కార్మిక వ్యవస్థను, అక్రమ రవాణాను వ్యవస్థీకృత ఆర్థిక నేరంగా ఎదుర్కోవటానికి చట్ట అమలు సంస్థలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్న 250కి పైగా సంస్థల పౌర సమాజ నెట్‌వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సేకరించిన డేటా నుంచి తీసుకుని నివేదికను తయారు చేశారు.

# "కలెక్టరేట్ దరి చేరుతున్న చర్మాల దుర్గంధం..!

## అధికారుల నిర్లక్ష్యం వల్ల వాయు కాలుష్యం..!"
## విజయనగరం కలెక్టరేట్ ఎదురుగానే కాలుష్య కాండం..!
## మౌనంగా ఉన్న పాలక వ్యవస్థపై ప్రజలు గళం విప్పుతున్నారు!

**నివాస్ న్యూస్ విజయనగరం జూన్ 23 :**

వాయు కాలుష్యం రోజు రోజుకీ ఊపందుకుంటూ ప్రజల ఆరోగ్యాన్ని ముప్పుకేలా తీసుకెళ్తోంది. ఇది ఎక్కడో కాదు... జిల్లా పరిపాలన హృదయం – కలెక్టరేట్ కు కూతవేటు దూరంలోనే జరుగుతుండటం పరిస్థితి తీవ్రతను నొక్కి చెబుతుంది. కానీ అధికారులు మాత్రం పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.

చర్మాల గోదాం కథనంలో అసలు నిజం ఏమిటి?

విజయనగరం మున్సిపాలిటీలో భారత్ పెట్రోలు బంకు ఎదుట ఏదైనా అనుమతులు లేకుండా ఒక స్క్రాప్ షాపుగా మొదలైన వ్యాపారం, ఇప్పుడు వెనుక భాగంలో చర్మాల గోదాం, పశువుల వధశాలగా మారిపోయింది.

ఉదయం 5 గంటలకే పశువుల వధ

కాలువల ద్వారా వ్యర్థ రక్తం బయటకి

పరిసర ప్రాంతాల్లో భరించలేని దుర్గంధం

చుట్టుపక్కల బోర్ల నీటిలో కలుషితం

స్థానికుల ఆరోగ్యంలో నష్టాలు – చర్మ రుగ్మతలు, వాంతులు, విరేచనాలు

చట్టాన్ని అతిక్రమించిన నిర్వాహకులు – నిష్క్రియలో ఉన్న అధికారులు

ఈ గోదాం పై గతంలో మున్సిపాలిటీ కోర్టులో కేసు వేసి గెలిచింది. కానీ ఇప్పటికీ ఆ గోదాం ఖాళీ చేయించేందుకు మున్సిపల్ అధికారులు చేతులెత్తేశారు.

వీరిపై గతంలో పోలీస్ కేసులు కూడా ఉన్నాయి. కానీ "ఎవరు మనల్ని ఏం చేస్తారు?" అనే ధీమాతో నిర్వాహకులు రెచ్చిపోయి, ప్రశ్నించినవారిపై దాడులకు దిగుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

కాలుష్య నియంత్రణ మండలి మౌనమే తలరాత..!

పరిస్థితి ఇలా ఉంటే, వాయు కాలుష్యాన్ని పరిశీలించాల్సిన పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇప్పటివరకు ఒక తనిఖీ కూడా చేయలేదన్నది సత్యం. ప్రజల ఆరోగ్యం బలైపోతున్నా, ప్రభుత్వ యంత్రాంగం ప్రగల్భాలు తప్ప, చర్యలు తీసుకోవడం లేదు.

ప్రజల ఆవేదన – వాయు కాలుష్యంతో మరింత ప్రాణ నష్టం

"ఇక్కడ చర్మాల గోదాం ఉందని గాల్లోనే వాసన వస్తోంది... కానీ అధికారుల ముక్కు బంధించిందా?"



"కలెక్టరేట్ పక్కనే అధికారుల నిర్లక్ష్యం మూడో కన్నులా చూస్తోంది... మరి గ్రామాలలో పరిస్థితి ఎలా ఉంటుంది?"

అని స్థానికులు వాపోతున్నారు.

స్థానికుల డిమాండ్:

చర్మాల గోదాన్ని వెంటనే ఖాళీ చేయించాలి

వధశాల పై కఠిన చర్యలు తీసుకోవాలి

కాలుష్య నియంత్రణ మండలి తనిఖీలు చేపట్టాలి

బాధ్యులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి

ప్రజల ఆరోగ్యం కాపాడేలా జిల్లా యంత్రాంగం మేల్కొనాలి

కలెక్టరేట్ దగ్గరే ఇలా జరుగుతుంటే... మిగతా ప్రాంతాల్లో ప్రజల పరిస్థితి ఏమిటి?

ఇది ప్రజాస్వామ్యంలో పాలక వ్యవస్థ వైఫల్యం కాదు, మరేదిటి...?

వాయు కాలుష్యంపై మౌనం వీడండి – చర్మాల గోదాం కదిలించండి!

ప్రజల జీవితాలతో చెలగాటం ఆపండి..!

ఇవీ ప్రజల గళాలు– వీటికి అధికారుల స్పందన ఎప్పుడో వేచి చూడాలి!

# రైతు భరోసాతో రైతుల ఖాతాల్లోకి నిధులు అందించి రైతుల ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అన్నారు.....

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 23నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లారైతు భరోసాతో రైతుల ఖాతాల్లోకి నిధులు అందించి రైతుల ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అన్నారు. సోమవారం వరకు రైతు భరోసా పథకం ద్వారా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో 5116 మంది రైతుల ఖాతాల్లో 4.61 కోట్లు జమ అయిన సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రైతుల ముఖాల్లో సంతోషం కోసం రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్ కంటె ముందుగానే రైతుల ఖాతల్లో నిధులు జమ చేయడం రైతుల మంచి భవిష్యత్తుకు మచ్చు తునక అన్నారు. విడతల వారిగా రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు పడతాయని, వ్యవసాయానికి పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వము రైతు భరోసా నిధులు



అందించడం పై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇదేందిరా స్వామి మా మగాళ్లు జాతిని భూమి మీద లేకుండా చేద్దాం అనుకుంటున్నారా ఏంటి

## మంచిగా రోజు కలిసి మెలిసి - కోవాలిసిన పెళ్లాలే మొగుడ్ని లేపేస్తున్నారు
## పెళ్లయిన నెలకే.. భర్తను చంపించిన భార్య
## నువ్వంటే ఇష్టమని బతిమిలాడి వివాహం చేసుకున్న యువతి
## అప్పటికే ఆమెకు ఓ బ్యాంకు ఉద్యోగితో సంబంధం
## అతడే సుపారీ ఇచ్చి హత్య చేయించినట్టు సమాచారం
## ఐదు రోజుల క్రితం గద్వాలలో అదృశ్యమైన తేజేశ్వర్
## ఏపీలోని పాణ్యం వద్ద అతడి మృతదేహం లభ్యం
## హత్యకు నిందితురాలు ఐశ్వర్య తల్లి సహకారం
## పోలీసుల అదుపులో పలువురు నిందితులు?

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 23

గద్వాల : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'మేఘాలయ హనీమూన్ మర్డర్' తరహా ఘటన రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లాలో వెలుగు చూసింది. నువ్వంటే నాకు ఇష్టమని కన్నీరు పెట్టుకుని ఓ యువకుడిని నమ్మించి పెళ్లి చేసుకున్న ఓ యువతి.. పెళ్లయిన నెలరోజులకే భర్తను హత్య చేయించింది. పెళ్లికి ముందే ఓ బ్యాంకు ఉద్యోగితో ఆమెకు ఉన్న సంబంధమే ఈ హత్యకు కారణంగా తెలుస్తోంది. సదరు బ్యాంకు ఉద్యోగి కొందరికి సుపారీ ఇచ్చి నవవరుడిని హత్య చేయించగా.. ఐదురోజుల క్రితం గద్వాలలో అదృశ్యమైన నవవరుడు.. ఆదివారం తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్లోని పాణ్యం సమీపంలో శవమై కనిపించాడు. ఈ దారుణ ఘటనకు సంబంధించి బాధిత కుటుంబసభ్యులు, స్థానికులు, పోలీసుల తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన తేజేశ్వర్(32) ప్రైవేటు సర్వేయర్గా పని చేస్తున్నాడు. తేజేశ్వర్కు ఏపీలోని కర్నూలుకు చెందిన ఐశ్వర్యకు ఈ ఏడాది ఫిబ్రవరి 13న వివాహం నిశ్చయమైంది. పెళ్లికి ఐదు రోజులు ముందు ఐశ్వర్య కనిపించకుండా పోయింది. కర్నూలులోని ఓ ప్రముఖ బ్యాంకుకు చెందిన ఉద్యోగితో ఆమెకు సంబంధం ఉందని, ఐశ్వర్య అతడి వద్దకే వెళ్లిపోయిందని అంతా అనుకున్నారు. అయితే, ఫిబ్రవరి 16న ఇంటికి తిరిగొచ్చిన ఐశ్వర్య.. తేజేశ్వర్తో ఫోన్లో మాట్లాడింది. తాను ఎవరితోనూ ప్రేమలో లేనని, కట్నం ఇవ్వడానికి అమ్మ పడుతున్న ఇబ్బందిని చూసి తట్టుకోలేక స్నేహితురాలి ఇంటికి వెళ్లిపోయానని చెప్పింది. నువ్వంటే నాకు చాలా ఇష్టం.. అంటూ విలపించింది. దీంతో ఐశ్వర్యను నమ్మిన తేజేశ్వర్ ఆమెను పెళ్లాడేందుకు అంగీకరించాడు. తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినా ఒప్పించి మే 18న ఐశ్వర్యను పెళ్లి చేసుకున్నాడు.

ఐశ్వర్య భర్తను పట్టించుకోకుండా నిత్యం ఫోన్లో మాట్లాడుతుండడంతో పెళ్లయిన రెండో రోజు నుంచే ఇరువురి మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. ఈ క్రమంలో జూన్ 17న తేజేశ్వర్ అదృశ్యమవ్వగా.. అతడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ తర్వాత ఐదు రోజులకు, ఆదివారం ఉదయం ఏపీలోని పాణ్యం సమీపంలోని సుగాలిమెట్ట జమ్ములో తేజేశ్వర్ మృతదేహం పోలీసులకు దొరికింది. తేజేశ్వర్ కుటుంబసభ్యులు ఐశ్వర్యపై అనుమానం వ్యక్తం చేయగా... ఐశ్వర్య, ఆమె తల్లి సుజాతను పోలీసులు విచారించగా



విస్తుపోయే విషయాలు బయటికొచ్చాయి.

తల్లీకూతుళ్లతో బ్యాంకు ఉద్యోగికి సంబంధం?

ఐశ్వర్య తల్లి సుజాత కర్నూలులోని ఓ ప్రముఖ బ్యాంకులో స్వీపర్గా పని చేస్తుంది. అదే బ్యాంకుకు చెందిన సదరు ఉద్యోగితో ఆమెకు వివాహేతర సంబంధం ఉందని తెలిసింది. సదరు ఉద్యోగి క్రమంగా ఐశ్వర్యతోనూ సంబంధం పెట్టుకున్నట్టు సమాచారం. తేజేశ్వర్ను పెళ్లాడిన తర్వాత ఐశ్వర్య సదరు బ్యాంకు ఉద్యోగితో 2,000 సార్లు ఫోన్ మాట్లాడినట్టు పోలీసులు కాల్ డేటాలో గుర్తించారు. ఈ క్రమంలో తమ సంబంధానికి అడ్డుగా ఉన్న తేజేశ్వర్ ను హతమార్చాలని వారు నిర్ణయించుకున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

సర్వే పేరుతో పిలిపించి ప్రాణం తీశారు

తేజేశ్వర్ను హత్య చేయించేందుకు ఆ బ్యాంకు ఉద్యోగి కొందరికి సుపారీ ఇవ్వడమే కాక తన డ్రైవర్ను వారి వెంట పంపినట్టు తెలిసింది. ముందస్తు పథకం ప్రకారం.. కొంతమంది వ్యక్తులు జూన్ 17న తేజేశ్వర్ను కలిశారు. తాము 10 ఎకరాల పొలం కొంటున్నామని, దాన్ని సర్వే చేయాలని చెప్పి గద్వాలలో కారు ఎక్కించుకుని తీసుకెళ్లారు.

కారులోనే తేజేశ్వర్పై కత్తులతో దాడి చేసి గొంతుకోసి చంపేసి మృతదేహాన్ని పాణ్యం సమీపంలోని సుగాలిమెట్టు వద్ద పారవేశారు. హత్యకు ఐశ్వర్య తల్లి సుజాత కూడా సహకరించడం కొసమెరుపు. ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్యాంకు ఉద్యోగి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఇక, ఐశ్వర్య, సుజాతను ఇప్పటికే అరెస్టు చేసిన పోలీసులు.. తేజేశ్వర్ హత్యతో సంబంధం ఉన్న కొందరిని కర్నూలు జిల్లాలో అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఈ విషయమై గద్వాల సీఐ టంగుటూరి శ్రీనును 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా అనుమానితులపై నిఘా ఉంచామని, దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు.

# ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 23**

వచ్చే ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు ఈ రంగంలో ఆకర్షించాలనే లక్ష్యంగా నూతన పాలసీ ఉండాలని నిర్దేశించారు. ఈ రంగంలో ఇప్పటికే రాష్ట్రంలో 23 సంస్థలు రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయి. ఈ సమీక్షా సమావేశంలో ఉన్నతాధికారులతో బాటు మంత్రులు శ్రీ టీ జీ భరత్, శ్రీ కొండపల్లి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సిట్ నోటీసులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 23**

లిక్కర్ స్కాం కేసులో ఈనెల 25న విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్న సిట్ అధికారులు తండ్రి భాస్కర్ రెడ్డి అరెస్ట్ తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన మోహిత్ ఇదే కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన మోహిత్ రెడమోహిత్ పిటిషన్ పై రేపు ఏసీబీ కోర్టు విచారణ.

# ఏ పి పి ఎస్ సభ్యుడిగా ప్రొఫెసర్ సి శశిధర్



**అమరావతి నివాస్ న్యూస్ జూన్ 23**

ఏపీపీఎస్సీ సభ్యుడిగా ప్రొఫెసర్ సి.శశిధర్ సి.శశిధర్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జేఎన్టీయూ అనంతపురం రిజిస్ట్రార్ గా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్న శశిధర్

# పీఎస్ఆర్ బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా వేసిన ఏపీ హైకోర్టు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 23**

ఏ పి పి ఎస్ సి కేసులో పీఎస్ఆర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈనెల 26కి వాయిదా మధ్యంతర బెయిల్ పొడగించాలన్న పీఎస్ఆర్ పిటిషన్‌పై విచారణ రేపటికి వాయిదా.

# అటు ఏడాది సంబరాలు - ఇటు జనం

విజయవాడ : ఓవైపు టిడిపి కూటమి సంవత్సర పాలన సంబరాలను ప్రభుత్వం ఘనంగా జరుపుకుంటోందని, మరోవైపు విద్యుత్ ఛార్జీల బాదుడు, స్మార్ట్ మీటర్ల భారాలతో జనం గగ్గోలు పెడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. ఏడాది పాలనలోనే రూ.15,485 కోట్ల విద్యుత్ సర్దుబాటు ఛార్జీల భారాలను ప్రభుత్వం మోపిందని తెలిపారు. స్మార్ట్ మీటర్లతో అడ్డగోలుగా విద్యుత్ బిల్లులు భారీగా పెరిగాయన్నారు. విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ జూలై 4న విజయవాడలో సిపిఎం పోరుబాటలో భాగంగా జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ పార్టీ నాయకులు సోమవారం పాదయాత్ర నిర్వహించారు. 62వ డివిజన్ పాయికాపురంలోని ప్రకాష్‌నగర్, 59వ డివిజన్ అజిత్‌సింగ్‌నగర్ తదితర ప్రాంతాల్లో బాబూరావు, సిపిఎం నేతలు పర్యటించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు, స్మార్ట్ మీటర్లపై స్థానికంగా సభలు నిర్వహించారు.పలుచోట్ల నిరసన తెలిపారు. కూటమి పాలనలో విద్యుత్ బిల్లులు తగ్గకపోగా, అదనంగా నాలుగు రకాల సర్దుబాటు ఛార్జీల భారాలు మోపారని స్థానికులు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

# 15 ఎర్రచందనం దుంగలు స్వాధీనం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

తిరుపతి(మంగళం): తిరుపతి జిల్లాలోని శేషాచలం అటవీ పరిధి చంద్రగిరి–శ్రీవారిమెట్టు మార్గంలో నలుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేసి 15 ఎర్రచందనం దుంగలు, కారును స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి భాకరాపేట రేంజిలోని నాగపట్ల అటవీ పరిధిలోని శ్రీవారిమె ట్టు నుంచి చంద్రగిరి వెళ్లే మార్గంలో వాహనాల తనిఖీ చేపట్టారు. సోమవారం తెల్లవారుజామున ఓ కారులోని వ్యక్తులు.. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు.

# గుడ్‌న్యూస్‌అకౌంట్లలో డబ్బులు జమమంత్రి కీలక ప్రకటన

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

జూన్ 23 తెలంగాణలో రైతు భరోసా నిధుల జమపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కీలక ప్రకటన చేశారు. సోమవారం 15 ఎకరాల వరకు రైతుల అకౌంట్లలో రూ.513 కోట్లు నిధులు జమ చేసినట్లు మంత్రి తుమ్మల ప్రకటించారు.తాజా నిధులతో కలిపి ఇప్పటివరకు 67.01 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.8284 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం నిధులను సోమవారం నుంచి విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. కాగా, తొలి రోజు రెండు ఎకరాలు, తర్వాత 3




ఎకరాలు, అనంతరం 4 ఎకరాలు, ఐదో రోజు 7 ఎకరాల వరకు భూమి ఉన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులను జమ చేస్తూ వచ్చింది. ఇక మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా ఎకరాల పరిమితితో సంబంధం లేకుండా.. సాగు భూమికి రైతు భరోసా సాయం అందజేస్తామని మంత్రి తుమ్మల ఇటీవల ఓ ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణలో 'లంచం' నిబంధనగా మారిందా?

## అధికారుల అవినీతి పాలనకు చరమగీతం పాడే తరుణం ..!

## చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

జూన్ 23 హైదరాబాద్ నివాస్ న్యూస్



"న్యాయమున నడిచే నీతి వాడు – నమ్మకంబు గలవాడు బంగారమా!
పుణ్యము వదలడు పాపమ్ము చేదడు – పోకడలేని వాడు పరమునకో?"
వేమన సత్య వాక్యం

"ఫైల్ కదిలించాలన్నా లంచం..! పెన్ను కదలాలన్నా లంచం..! ఇంటి నెంబర్ ఇప్పించాలన్నా లంచమే అర్హతలా..?"

తెలంగాణ ప్రజల నమ్మకాన్ని మింగేసిన ఒక మహావ్యాధిగా లంచం మారిందని ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ బహిరంగంగా గర్జించారు. ప్రజా భద్రతను రక్షించాల్సిన అధికార యంత్రాంగం, ఇప్పుడు ప్రజలపై భారం పెడుతున్న అవినీతి యంత్రంగా మారిందని తీవ్రంగా విమర్శించారు.

నిదర్శనాలుగా మారిన అవినీతి సంఘటనలు:

మహబూబాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిటిసిపి ఫైల్ రెండు నెలలుగా కదలకుండా మూలుగుతోంది. స్పందన లేదు – న్యాయం లేదు!

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం గ్రామ కార్యదర్శి ప్రవీణ్ – లంచం పేరుతో రూ. లక్షల వసూలు చేస్తున్నాడని స్థానికుల ఆరోపణల పై ఉన్నత అధికారులు ప్రశ్నించిన కూడా ప్రవీణ్ తీరు మారలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

కొంతమంది పోలీసుల కారణంగా వ్యవస్థ కూడా బాధితులకు కాకుండా లంచగొండీల పక్షాన నిలుస్తోందన్న ఆరోపణలు, ప్రజల నోట్లోంచి వెదజల్లుతున్నాయి.

పాలన మీద ప్రజల ప్రశ్నలు – పాలకుల చెవుల్లోకి
గుసగుసలు కాదు, అగ్నిగుండాలు కావాలి!
"ఫైల్ కదలాలంటే లక్షలు పోసుకోవాలా?"
"ఇంటి పట్టా కోసం పేదవాడు అప్పుల్లో మునిగిపోవాలా?"
"న్యాయానికి నేరం చుట్టుముట్టిన పాలన ఇది కాదా?"
ప్రజలు వేదన గట్టిగా పలుకుతున్నారు. లంచపు భూతం
ముందుగా చేతులు చాచితే తప్ప న్యాయం కనిపించనిది అయ్యింది.
చుంచు కుమార్ ప్రజల పక్షాన నిలిచి సమగ్రంగా సూచిస్తున్నారు:
ప్రత్యేక జీవో ద్వారా లంచగొండీలను శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించాలి.
రహస్య విచారణల ఆధారంగా అవినీతి అధికారుల జాబితా సిద్ధం చేయాలి.
ఫిర్యాదుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్‌లు / వాట్సాప్ నంబర్లు ఏర్పాటు చేయాలి.
నిజాయితీ అధికారులకు బహుమతులు – లంచగొండీలకు
శిక్షలు తప్పనిసరి చేయాలి.
"ధర్మం వలెన దెబ్బతినునది – దుర్మార్గుని మన్నింపు కరదికాని రాజ్యంలో!"
శ్రీశ్రీ 'మహాప్రస్థానం'లో ధర్మ స్వరం
ఇది కేవలం ఒక రాజకీయ పార్టీ ఉద్యమం కాదు – ప్రజల
హక్కులను నిలబెట్టే ఉద్యమ యజ్ఞం!
ప్రతీ విద్యార్థి, యువత, పత్రికా వేత్త, సామాన్యుడు ఇప్పుడు
లంచం అనే పదాన్ని భూస్థాపితం
చేయాలన్న తపనతో ముందుకు రావాలని ప్రజా ధర్మ పార్టీ పిలుపునిస్తుంది.
"ఇది ఉద్యమం కాదు – ప్రజల గుండెల్లో వెలిసి, అధికారుల ధోరణిని కాల్చే చైతన్య జ్వాల!"
చుంచు కుమార్, ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు
చరమగీతం – ప్రజల గుండె నినాదం!
"చేయి చూసే పాలనకు చరమగీతం పాడదాం
చేతివాటం మంటల్లో ప్రజాస్వామ్య జ్వాల వెలిగిద్దాం..!
లంచపు మూకలపై న్యాయ గర్జనతో
ప్రతి విద్యార్థి – ప్రతి పౌరుడు ఉద్యమంగా మారుదాం!"
ఇది లంచంపై సమర శంఖం – నాలుగు కోట్ల
తెలంగాణ ప్రజల నినాదం కావాలి!
ప్రజా ధర్మ పార్టీ చేస్తున్న ఈ ఉద్యమానికి – మీరు చేయవలసిందల్లా:
ప్రశ్నించండి
లంచానికి "తావు లేదు" అని చెప్పండి
చట్టబద్ధంగా ఫిర్యాదు చేయండి
ప్రజా ధర్మ ఉద్యమంలో భాగస్వాములు అవ్వండి
1990ల "భారతీయుడు" సినిమా నిజం కావాలంటే –
ఇప్పుడే లంచగొండీల చరమగీతం పాడాలి.
ప్రజా ధర్మ పార్టీ పిలుపు – ప్రజల శబ్దం – పాలకులకు
ఉదయం గడియారంగా మారాలి!

# గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇండ్ల పట్టాలకు స్థలం అప్పగించాలి

## మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత

ములుగు నివాస్ న్యూస్ జూన్ 23



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో ని కాటాపూర్ లో గత రెండు సంవత్సరాల క్రితం 2023 సంవత్సరంలో ఒక్కొక్కరికి 75 గజాల ఇంటి స్థలాన్ని 108 లబ్ధిదారులకు మందికి అందజేశారని, వాటిని ఎవరి వారికి అందిస్తే వారు గుడిసెలేసుకుంటారని మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఇంటి పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులతో కలిసి మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తాసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ నాగేందర్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక్కొక్కరికి 75 గజాలు చొప్పున 108 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందించారని, ఇప్పుడు అధికారులు ప్రభుత్వం దాన్ని తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు. అప్పుడు ఇంటి స్థలాలు ఇవ్వడంతో ఎంతో సంతోషించామని తమలో కొందరు ఎందుకు లేకున్నారని అయితే అధికారులు తిరిగి ఆ స్థలాలను ఎందుకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారో అని మండిపడ్డారు. ఎన్నోసార్లు తాసిల్దార్, కలెక్టర్ల దృష్టికి కూడా తీసుకెళ్లామని తెలిపారు. ఇప్పటికైనా ప్రస్తుతం ఉన్న తాసిల్దార్, కలెక్టర్ స్పందించి పేదల పంచి ఇచ్చిన స్థలాలను ఎవరి వారికి ఇస్తే ఇల్లు కట్టుకుంటారని ఆయన అన్నారు. లేదంటే లబ్ధిదారులతో ఉద్యమాన్ని కుదురుతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దిడ్డి మోహన్ రావు, ఇంద్రారపు లాలయ్య, సాయిరీ లక్ష్మీ నరసయ్య, రంగు సత్యం,మేడిశెట్టి నరసింహయ్య, తడక సాయి, లబ్ధిదారులు లంజపెల్లి రాంబాబు, సత్యనారాయణ, రాజేశ్వరి, స్వాతి, నాగలక్ష్మి, శారద, బిక్షపతి, స్వప్న, రమా, అనసూయ, నిర్మల, రామా, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలు పరిష్కరించాలంటూ రోడ్డెక్కిన ప్రజలు.







మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 23 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్ మల్కాజ్గిరి నాగారం మున్సిపాలిటీ రాంపల్లి చౌరస్తా నందు 22 కాలనీల వాసుల ధర్నా.ఎప్పటికీ ఈ సమస్యలు తీరుతాయో లేదోఅని ఆందోళన చెందుతున్న కాలనీ వాసులు. కాలనీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వర్షా కాలంలో తమ సమస్య తీవ్రంగా ఉంటుందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తంచేసారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి సమస్యనుపరిష్కరించాలని స్థానికులు కొరుకంటున్నారు.

# "బహుజుల బిడ్డలే రేపటి నాయకులు!"

## విద్యావేత్తలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఏర్పడింది

నివాస్ న్యూస్ .హనుమకొండ ప్రతినిధి జూన్ 23:

బహుజన ఉద్యమ స్ఫూర్తిని నెత్తిన మోస్తూ విద్యారంగంలో అద్భుత ప్రస్థానం కొనసాగిస్తున్న డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ కు ఘనసన్మానం జరిగింది. కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగాధిపతిగా నియమితులైన సందర్భంలో, సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు బీసీ సంఘ నాయకులు, జాక్ నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఒబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ,

విద్యావేత్తలు రాజకీయాల్లోకి వచ్చినప్పుడే దేశంలో విలువలపై ఆధారపడిన నాయకత్వం ఏర్పడుతుంది. పుస్తకాలు చదివిన చేతులు, మానవ విలువల పట్ల అంకితభావంతో ఉన్న మనసులే, ఈ దేశానికి మార్గదర్శకులు కావాలి? అని స్పష్టం చేశారు.

ప్రవీణ్ కుమార్ విద్యానేతే కాదు, ఉద్యమ యోధుడూ..!

చిన్న వయసులోనే పేదరికం ఊబిలో నుంచి బయటపడి, ఉన్నత విద్యలో రాణించి, కవిత్వం, రచనల ద్వారా సమాజాన్ని చైతన్యపరిచిన ప్రవీణ్ కుమార్... విద్యతో పాటు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన యోధుడు. నేడు ఆయన తెలుగు విభాగానికి అధిపతిగా నియమితులవడం ఆనందకరం, గర్వకరం అని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

విద్యతో వచ్చిందే సేవా దృక్పథం – అదే రాజకీయాల్లోకి రావాలన్న ఆవేశం!

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు యువతను ఉద్దేశించి,

రాజకీయాలు కొద్ది మందిలో నిమిత్తం కాకూడదు. విద్య కలిగిన యువత ముందుకు వచ్చి... సమాజాన్ని మార్చే మార్గదర్శకులవ్వాలి? అంటూ పిలుపునిచ్చారు.



బీసీ ఉద్యమ నాయకులు – అభినందనల వెల్లువ

ఈ వేడుకలో తాడిశెట్టి క్రాంతి కుమార్ (ఒబీసీ జాక్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు) ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో బుసగొండ ఓంకార్, చాపర్తి కుమార్ గాద్గే, వల్లాల జగన్ గౌడ్, రాసమల్ల శ్రీనివాస్, నారాయణగిరి రాజు, నలుబాల రవికుమార్, ఆకారపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.వారు అందరూ ప్రవీణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేసి, "ఇప్పటికే విద్యా రంగంలో తన ముద్ర వేసిన ఆయన... రేపటి విలువల రాజకీయానికి ఆదర్శంగా నిలవాలి" అన్నారు.

బహుజన సమాజం నుంచి వచ్చిన చదువుకున్న నాయకులు రాజకీయాల్లోకి రావడమే నిజమైన సామాజిక న్యాయం మార్గం. అలాంటి మార్గదర్శకుడు డాక్టర్ ప్రవీణ్ కుమార్. యువత – విలువల కోసం, విద్యా బలంతో రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది!

చదువుకే మార్గం – నాయకత్వానికే సిద్ధం!

# తెలంగాణలో భారీగా తగ్గబోతున్న ఎంపీటీసీ స్థానాలుకారణమిదే

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 23

తెలంగాణలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడమే ఆలస్యం అని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. జులై చివరి నాటికి లేదంటే ఆగస్టు మొదటి వారానికి.. స్థానిక సంస్థల్లో కొత్త పాలకమండలి కొలవు దీరనుందని అధికారులు చెబుతున్నారు. ఇక గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి అప్పుడే మొదలయ్యింది. ఇదిలా ఉంటే తాజాగా ఒక ఆసక్తికర వార్త ప్రచారం అవుతుంది. ఇంతకు అది ఏంటంటే.. తెలంగాణలో ఎంపీటీసీ స్థానాలు తగ్గబోతున్నాయట. ఆ వివరాలు తెలంగాణ రాష్ట్రంలోని 566 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎలక్షన్ నిర్వహించేందుకు పంచాయత్ రాజ్ శాఖ రెడీ అవుతోంది. దీనికి సంబంధించి తుది జాబితా ఖరారు చేసింది. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్ల అమలు వంటి అంశాలను ఓ కొలిక్కి తెచ్చే పనిలో బిజీగా ఉంది. దీనితో పాటుగా.. తెలంగాణలో ఎంపీటీసీల స్థానాల సంఖ్యను కూడా ఫైనల్ చేయనున్నారు అధికారులు. ఇప్పటి వరకు తెలంగాణలో 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య తగ్గనుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. తెలంగాణలో ఎంపీటీసీ స్థానాలు తగ్గనున్నాయిని అధికారులు తెలుపుతున్నారు. ఇటీవల రాష్ట్రంలో కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడమే ఇందుకు కారణం అంటున్నారు. అంతేకాక కార్పొరేషన్ సమీపంలోని గ్రామాలను వాటిల్లోనే విలీనం చేశారు. దీంతో పాటుగా మేడ్చల్ జిల్లా మొత్తాన్ని అర్బన్ ప్రాంతంగా మార్చడమే కాక.. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి మండలాలన్నింటిని మున్సిపాలిటీలుగా మార్చారు. దీంతో ఎంపీటీసీ సభ్యుల సంఖ్య తగ్గనుందని అధికారులు తెలుపుతున్నారు. ఇదిలా ఉంటే 2019లో 32 జిల్లా పరిషత్ ఛైర్మన్లు, 539 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. కానీ ఈ సారి మాత్రం 31 జిల్లా పరిషత్, 566 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఇక తాజా జాబితా ప్రకారం చూసుకుంటే రాష్ట్రంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 33 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా.. ఆ తర్వాత స్థానంలో నిజామాబాద్ ఉంది. ఇక్కడ 31 జెడ్పీటీసీ స్థానాలున్నాయి. ఆ తర్వాత సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో 26, కామారెడ్డిలో 25 జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. అతి తక్కువ జెడ్పీటీసీ స్థానాలు ఉన్నది.. మంత్రి సీతక్క సారధ్యం వహిస్తోన్న ములుగు జిల్లాలో. ఇక్కడ కేవలం 10 జెడ్పీటీసీ స్థానాలే ఉన్నాయి. ఇక త్వరలోనే వీటికి ఎన్నికలు నిర్వహించేందుకు రెడీ అవుతున్నారు. అలానే స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా త్వరలోనే నోటిఫికేషన్ విడుదల కానుంది.




# ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కీలక విషయాలు

హైదరాబాద్, నివాస్ న్యూస్జూన్ 23


2018 ఎన్నికల సమయంలోనూ ట్యాపింగ్ కు పాల్పడినట్లు సిట్ వద్ద ఆధారలు ప్రణీత్ రావు నుంచి టాస్క్ ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావుకు ట్యాపింగ్ సమాచారం ప్యారడైస్ వద్ద భవ్య సిమెంట్స్ అధినేత భవ్య ఆనంద్ ప్రసాద్ కు చెందిన 70లక్షలు సీజ్ డబ్బుల తరలింపు పై టాస్ఫోర్స్ టీమ్ సమాచారం ఇచిన ప్రణీత్ రావు. శేర్లింగంపల్లి నియోజకవర్గం నుంచి టిడిపి తరపున పోటీ చేసిన భవ్య ఆనంద్ ప్రసాద్ దుబ్బాక ఉప ఎన్నికల సమయంలోనూ ట్యాపింగ్ చేసినట్లు గుర్తింపురఘునందన్ రావు బంధువులకు చెందిన కోటి రూపాయలను రాధాకిషన్ రావు బృందం పట్టివేత బేగంపేట పరిధిలో డబ్బులు స్వాధీనం మునుగోడు ఉప ఎన్నికల సమయంలోనూ ప్రభాకర్ రావు ఆదేశాలతో రంగంలోకి టాస్క్ ఫోర్స్ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు అందరి ఫోన్లను టాప్ చేసిన ప్రణీతరావు మునుగోడు ఎన్నికల సందర్భంలో పోలీస్ రెవెన్యూ అధికారుల ఫోన్లను టైప్ చేసిన ప్రణీతరావు హుజూర్నగర్ ఉప ఎన్నికల సమయంలో కూడా పెద్ద ఎత్తున ట్యాపింగ్ కు పాల్పడ్డ ప్రణీతరావు!



# రాయదుర్గంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

హైదరాబాద్ నివాస్ న్యూస్

జూన్ 23 30 లక్షల రూపాయల విలువ చేసే కొకైన్ స్వాధీనపరుచుకున్న టీఎస్ నాబ్ ఒక నైజీరియన్ తో పాటు ఇద్దరు డ్రగ్ peddlers అరెస్ట్ నైజీరియా నుంచి డ్రగ్స్ తీసుకొని రేవ్ పార్టీ, ఫంక్షన్లకు అమ్ముతున్న యువకులు వెడ్డింగ్ ప్లానర్ గోపిశెట్టి రాజేష్ , రియల్ ఎస్టేట్ వ్యాపారి బొమ్మదేవర వీర రాజు లు అరెస్ట్.. గతంలో ఇద్దరు కలిసి రేవ్ పార్టీలను నిర్వహించినట్లు గుర్తింపు. నకిలీ పాస్పోర్ట్ తో ఇండియాకు వచ్చి డ్రగ్స్ వ్యాపారం చేస్తున్న నైజీరియన్ నైజీరియా నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసిన ఆరుగురు సెలబ్రిటీల గుర్తింపు.



## నాన్-ఇమ్మిగ్రెంట్ వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాల పరిశీలన

న్యూఢిల్లీ :నివాస్ న్యూస్ ప్రతినిధి నాన్–ఇమ్మిగ్రెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారి వ్యక్తిగత సోషల్ మీడియా ఖాతాలను అమెరికా ప్రభుత్వం పరిశీలించనుంది. ఈ విషయాన్ని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోమవారం ప్రకటించింది. అమెరికా జాతీయ భద్రతా రీత్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దరఖాస్తుదారుల గుర్తింపు, వారికి అమెరికా ప్రవేశాన్ని నిర్ధారించడానికి అవసరమైన పరీక్షలను సులభతరం చేయడానికి దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ఖాతాలల్లోని గోప్యతా సెట్టింగ్‌లను తగిన విధంగా మార్చాలని కూడా సూచించింది. దరఖాస్తుదారులు తమ ఫారమ్‌లపై సోషల్ మీడియా ఖాతాలను తప్పనిసరిగా పేర్కొనాలని తెలిపింది. నాన్–ఇమ్మిగ్రెంట్ వీసా దరఖాస్తులను త్వరలో షెడ్యూలింగ్ చేయడం ప్రారంభిస్తామని, ఈ నెల 18న అమెరికా హోం మంత్రిత్వ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనికి కొన్ని రోజుల వ్యవధిలోనే అమెరికా రాయబార కార్యాలయం ఈ ప్రకటన విడుదల చేయడం విశేషం. అమెరికా విదేశాంగ శాఖ కూడా ఇటీవల ఇలాంటి ప్రకటనే విడుదల చేసింది. అమెరికాలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునే వారంతా అమెరికన్లకు, అమెరికా జాతీయ ప్రయోజనాలకు హాని కలిగించే ఉద్దేశం లేకుండా ఉండాలని, వీసా జారీ ప్రక్రియలో అమెరికా అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

# సంపూర్ణ అవగాహనతోనే సికిల్ సెల్ నిర్మూలన

## :వైద్య అధికారిని సిరి చందన, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్.





క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 23. సంపూర్ణ అవగాహనతోనే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని నిర్మూలించవచ్చునని డాక్టర్ సిరి చందన, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ లు తెలిపారు. సంపూర్ణ అవగాహనతోనే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని నిర్మల్ ఎంత వచ్చునని జూన్ 19 నుంచి జూలై రెండవ తేదీ వరకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైద్యాధికారిని సిరి చందన, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ లు తెలిపారు. సోమవారం పల్నాడు జిల్లా క్రోసూరు మండలం పెరికపాడు తండా పాఠశాలలో అవగాహన సదస్సు జరిగింది.గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరి మాట్లాడుతూ 2047 కు ముందే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్ లో భాగంగా వ్యాధికి సంబంధించి వివిధ వర్గాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సాధారణంగా ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలు గుండ్రంగా ఉంటే సికిల్ సెల్ వ్యాధిలో ఈ కణాలు కొడవటి ఆకారంలో ఉంటాయని వివరించారు. ఈ వ్యాధి తల్లిదండ్రుల నుంచి అనువంశికంగా సంక్రమిస్తుందని ఇది అంటువ్యాధి కాదని వివరించారు.ఎవరు భయపడవద్దని ఆమె తెలిపారు.రక్త పరీక్ష ద్వారా వ్యాధిని నిర్మూలించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ ఈ వ్యాధి ఎక్కువగా గిరిజన తెగలకే సోకుతుందని, వారిలో మేనరికాలు ఒకే రక్తం కలిగిన వారిని వివాహం చేసుకోవడం వల్ల ఈ వ్యాధి సోకుతుందన్నారు. ఈ వ్యాధిని గుర్తించిన వెంటనే చికిత్స ఇప్పించడం వల్ల రోగులను ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చు అని పేర్కొన్నారు.

ఐదు సంవత్సరములు నుండి 40 సంవత్సరంల లోపు గిరిజన ప్రాంతంలో వారికి ఆరోగ్య కార్యకర్తల ద్వారా సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఈ పరీక్షలకు ప్రజలు వైద్య ఆరోగ్య శాఖకు సహకరించవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త నాగమల్లేశ్వరి, ఆశా కార్యకర్త సైదాబీ తదితరులు పాల్గొన్నారు.

# ఈయనతో కాంగ్రెస్ కు కష్టమేనా



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 23

తెలంగాణ కాంగ్రెస్ కీలక నేత, రేవంత్ రెడ్డి కేబినెట్ లో కీలకమైన రెవెన్యూ శాఖ మంత్రిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి పార్టీకి ఎంతో బలమన్న వాదనలు నిన్నటిదాకా వినిపించాయి. అయితే ఇప్పుడు ఆ భ్రమలన్నీ తొలగిపోయ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిందంటే మాత్రం అందుకు పొంగులేటి ప్రధాన కారణంగా నిలుస్తారన్న వాదనలు ఇప్పుడు అంతకంతకూ బలపడుతున్నాయి. పొంగులేటి వల్లే కాంగ్రెస్ ఓడిపోయిందన్న మాట వినిపించినా,ఆశ్చర్యం లేదన్న వాదనలూ వినిపిస్తున్నాయి. మొన్నటికి మొన్న సీఎం రేవంత్, పంచాయతీరాజ్ శాఖ మంత్రులతో సంబంధం లేకుండానే స్థానిక సంస్థల ఎన్నికలపై ఆయన చేసిన ప్రకటన కాంగ్రెస్ ను ఇరకాటంలో పడేసింది. తాజాగా పొంగులేటి చేసిన మరో వ్యాఖ్య. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలపైనే పెను ప్రభావం చూపనుందన్న విశ్లేషణలు సాగుతున్నాయి. అయినా ఈ సారి పొంగులేటి ఏమన్నారంటే. ఎన్నికలకు మిగిలిన మూడున్నరేళ్లలో పేదలకు 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడిగేందుకు వస్తామని ఆయన ఓ సంచలన ప్రకటన చేశారు. ఈ వ్యాఖ్య కాంగ్రెస్ శ్రేణులను ఒక్కసారిగా షాక్ కు గురి చేసిందని చెప్పక తప్పదు. నల్లగొండ జిల్లా నకిరేకల్ లో ఆదివారం జరిగిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీలో పాలుపంచుకున్న పొంగులేటి అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని ప్రస్తావించారు. బీఆర్ఎస్ సర్కారు పదేళ్ల పాలనలో అనుకున్న ఒక్క లక్ష్యాన్ని చేరలేకపోయిందని ఆయన ఆరోపించారు. అయితే తాము మాత్రం హామీలన్నీ నెరవేర్చిన తర్వాతే ఓట్లు అడుగుతామని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చిన తర్వాతే ఓట్లు అడిగేందుకు వస్తామని ఆయన తెలిపారు. ఈ లక్ష్యాన్ని మిగిలిన ముడున్నరేళ్లలోనే పూర్తి చేస్తామని పొంగులేటి చెప్పడం గమనార్హం. అయినా పొంగులేటి హామీ అమలు సాధ్యమేనా? అన్న వాదనలు ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, వాటి పంపిణీ సుదీర్ఘ కసరత్తుతో కూడుకున్నది. అంతేకాకుండా నిధుల లభ్యత కూడా ఇప్పుడు తెలంగాణ సర్కారును వేధిస్తోంది. ఇలాంటి నేపథ్యంలో మూడున్నరేళ్లలో 20 లక్షల ఇళ్ల పంపిణీ అనేది దుస్సాధ్యమేనని చెప్పాలి. ఇలాగే చాలా మంది నేతలు అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి ఎన్నికల్లో బొక్కబోర్లా పడ్డ ఉదంతాలు చాలానే ఉన్నాయి. మరి ఇవన్నీ తెలియకనే పొంగులేటి ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. పొంగులేటి తన వ్యాఖ్యలతో సీఎం రేవంత్ తో పాటు కాంగ్రెస్ ను కూడి ఇరుకున పడేస్తున్నారని చెప్పక తప్పదు.

# ఆర్ఎస్ హెల్త్ ఇన్స్టిట్యూట్ ను తనిఖీ చేయాలి

ఆదోని :నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆర్ఎస్ హెల్త్ ఇన్స్టిట్యూట్ ను ఉన్నతాధికారులు తనిఖీలు నిర్వహించి నిజాలు నిగ్గు తేల్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు కోరారు. సోమవారం ఆర్ఎస్ హెల్త్ ఇనిస్టూట్ ఆఫ్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఏవో వసుంధరకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రోడ్డులోని నిర్వహింపబడుతున్న ఆర్ఎస్ హెల్త్ ఇనిస్టూట్ ఆఫ్ స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతుందని తెలిసిందన్నారు. సరైన అనుమతులు లేకుండానే అడ్మిషన్లు తిసుకుంటూ వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థినుల భవిష్యత్తును అంధకారం చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకున్నా ముందే అడ్మిషన్ నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులని మోసం చేస్తున్న యాజమాన్యాలపై క్రిమినల్ కేస్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అధికారులు తనిఖీ కి వచ్చిన సందర్భంగా అప్పటికప్పుడే వేరే కళాశాల భవనాన్ని చూపించి అధికారులకి బురిడి కొట్టించారు. కావున విచారణ చేపట్టి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆ కళాశాల భవనం యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. ఇప్పటికే పలు దఫాలుగా అధికారుల దృష్టికి ఈ సమస్యను



విన్నవించామని కనీసం తనిఖీ చేయకుండా పేడచెవిన పెడుతూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇనిస్టిట్యూట్లో సందర్శించే రికార్డులు తనిఖీ చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# డ్రగ్స్ కేసులో పట్టుబడ్డ నటుడు శ్రీరాం

హైదరాబాద్ నివాస్ న్యూస్

జూన్ 23 శ్రీరాంను విచారిస్తున్న చెన్నై నార్కోటిక్స్ ఇంటలిజెన్స్.శ్రీరాం బ్లడ్ శాంపిల్స్ సేకరించిన పోలీసులు. మాజీ డి.ఎం.

కెనేత నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసినట్టు ఆరోపణలు డ్రగ్స్ కేసులో అరెస్టైన వారు ఇచ్చిన సమాచారంలో శ్రీరాం పేరు మరికొందరు తమిళ నటుల పేర్లు బయటకు వచ్చే అవకాశం.



# బ్లాక్ లింగరీలో శర్మా గాళ్ దుమారం



నేహా శర్మ పరిచయం అవసరం లేదు. రామ్ చరణ్ చిరుత చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగులో నటించలేదు. మొదటి సినిమాతోనే రామ్ చరణ్ తో ప్రేమలో పడిందని అందువల్ల తనకు తిరిగి ఇక్కడ అవకాశాలు రాలేదని కూడా అప్పట్లో ప్రచారమైంది. ఇటీవల తానాజీ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించింది నేహాశర్మ. ఆ తర్వాత వరుసగా భారీ చిత్రాలకు కమిటైంది. అంతకుమించి వరుస ఫోటోషూట్లతో అభిమానులను కట్టి పడేస్తోంది. తాజాగా నేహాశర్మ ఇన్నర్ అందాల కవ్వింపు హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ బాడీకాన్ కటౌట్ డ్రెస్ లో నడుము అందాలను ప్రదర్శిస్తుంటే యూత్ గుండెల్లో గుబులు రేగుతోంది. నేహా టూ హాట్ గా కనిపిస్తోంది. క్రూక్- క్యా సూపర్ కూల్ హై హమ్- యమ్లా పగ్లా దీవానా 2- తాన్హాజీ సహా మరిన్ని హిందీ చిత్రాలలో నటించిన అందాల సుందరి నేహా శర్మ కు హాటెస్ట్ గాళ్ గా ఉన్న గుర్తింపు పెద్ద ప్లస్. ఈ గుర్తింపే అవకాశాలు తెస్తోంది. 34 ఏళ్ల ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దాదాపు 14.8 మిలియన్ల మంది అనుచరులకు నిరంతర ఫోటోషూట్లతో ట్రీటిస్తోంది. టూపీస్ దుస్తులతో దుమారం రేపడం.. మినీ టాప్ లు.. బాడీ-హగ్గింగ్ స్కర్ట్ లతో ఊరించడం.. బికినీలతో హీటెక్కించడం నేహాకు కొత్తేమీ కాదు. అందమైన నెక్ లైన్ పుష్కలమైన స్కర్ట్ లో టోన్డ్ మిడ్ రిఫ్ ను ఆవిష్కరిస్తుంది.

శర్మ సిస్టర్స్ సందడే వేరు!

శర్మ సిస్టర్స్ ని విడి విడిగా చూడడం చాలా అరుదు. జిమ్ కి వెళ్లినా .. పబ్ కి వెళ్లినా .. మార్కెట్ కి వెళ్లినా లేదా ఇంట్లో సరదాగా సమయాన్ని గడిపినా.. ఒకరితో ఒకరు కలిసి ఎంతో ఫన్ ని క్రియేట్ చేస్తుంటారు. తన సోదరి నేహాశర్మతో కలిసి ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.నేహా ఫిట్నెస్ ఫ్రీక్. నిరంతరం తన సోదరితో జిమ్ కి వెళుతుంది. అభిమానులందరినీ ప్రేరేపిస్తుంది. ఓవైపు సినిమాల్లో వెబ్ సిరీస్ లలో నటిస్తూనే సిస్టర్స్ ఓటీటీలోనూ ప్రయోగాలు చేస్తున్నారు.

# నడుము నాభి అందాలు చూపిస్తూ రెచ్చగొడుతోంది

బాలకృష్ణ రూలర్ సినిమాతో పాటు పలు తెలుగు మరియు ఇతర భాష చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ వేదిక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలా సందడి చేస్తోంది. సినిమాల్లో ఆఫర్స్ తక్కువ వస్తున్న కూడా సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలా నడుము నాభి అందాలని చూపిస్తూ కుర్రకారుకు మతి పోగొట్టే విధంగా ముద్దుగుమ్మ వేదిక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ వాటి వల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనేది క్లారిటీ లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్ గా నాభి నడుము అందాలను చూపించడంతో కుర్రకారు మతి పోగొడుతోంది. అందమైన వేదిక ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా కొత్త హీరోయిన్ మాదిరిగా నాజూకు అందాలతో నడుము అందాలతో కుర్ర కారు మతి పోగొట్టుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోలు కాస్త ఈమె వైపు చూస్తే బాగుంటుందని.. తప్పకుండా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈమె మారే అవకాశం ఉంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. బాలకృష్ణ తో సినిమా చేసిన తర్వాత తెలుగులో కొన్ని ఆఫర్స్ వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించిందట ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడిగా నటించేందుకు ఆశపడుతోంది. ఇలాంటి అందాల



ఆరబోత చేస్తే ఇప్పుడు కాకుండా మరి కొన్నాళ్లకైనా తప్పకుండా యంగ్ స్టార్ హీరోలకు ఈమె వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తుందేమో చూడాలి.

# ఎంతకాలానికి పెళ్లి.. పిల్లల గురించి క్లారిటీగా మాట్లాడింది


గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల ఆయుష్షు చాలా తక్కువగా చెబుతుంటారు. అయితే.. అలాంటి లెక్కల్ని తప్పుగా తేల్చేసిన బ్యూటీలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి.. ఒక వెలుగు వెలిగి.. అంతలోనే కనిపించకుండాపోయిన భామలకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు కంటిన్యూ అవుతున్న వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. అప్పుడు ఇప్పుడు మిల్కీ బ్యూటీ అన్నంతనే గుర్తుకు వచ్చే తమన్నా భాటియా.. పదమూడేళ్ల చిరు ప్రాయం నుంచే సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె వయసు 32 ఏళ్లపైనే. గ్లామర్ ప్రపంచంలో ఇంతకాలం కంటిన్యూ అవుతున్న అతి కొద్ది బ్యూటీల్లో తమన్నా ఒకరు. మిగిలిన హీరోయిన్ల మాదిరి గాసిప్స్ తన మీద రాకుండా ఆమె జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతారు. థర్టీకి దగ్గరకు వచ్చేసరికి హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని.. కాస్తంత గ్యాప్ ఇచ్చి




సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయటం ఈ మధ్యన చూస్తున్నాం. కానీ.. తమన్నా మాత్రం పెళ్లి ముచ్చటే తీసుకురాదు. అలాంటి ఆమె తాజాగా తన తీరుకు భిన్నమైన మాటల్ని చెప్పుకొచ్చింది. తాను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. పెళ్లికి సంబంధించిన ప్రస్తావనతో ఆపని ఆమె.. పిల్లల్ని కనాలనికూడా అనుకుంటున్నట్లు చెప్పి ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే.. పెళ్లి.. పిల్లల విషయాల్ని మాట్లాడేందుకు మక్కువ చూపని ఆమె.. ఇప్పుడు అందుకు భిన్నంగా ఒక్కసారిగా పెళ్లి.. పిల్లల్ని కనే విషయాన్ని తేల్చి చెప్పిన వైనం చూస్తే.. పెళ్లికి సంబంధించిన శుభవార్త త్వరలో షేర్ చేసుకోనుందా? అన్న సందేహం కలుగక మానదు.

# నివాస్ సినిమా న్యూస్

## ఫ్రీజర్ లోంచి బయటపడి బతికిపోయింది....!



కోల్డ్ స్టోరేజ్ గొడౌన్ (ఫ్రీజర్) లో లాక్ అయిపోయిన ఒక అందమైన అమ్మాయి బతుకు పోరాటం నేపథ్యంలో 'మిలీ' అనే ఇంట్రెస్టింగ్ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నిజఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. చలికి గడ్డకట్టిపోయే సన్నివేశంలో జాన్వీ కపూర్ ఎలాంటి పోరాటం సాగిస్తోందో ఇంతకుముందే ట్రైలర్ లో వీక్షించాం. గగుర్పొడిచే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో మిలీ ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టించింది.